శక్తిపాత సిద్ధ మహాయోగం

మార్గ పరిచయం



సంకలనం

శ్రీశ్రీశ్రీ మహాయోగిని మహాలక్ష్మి


పరమ పూజ్య గురుదేవులు
శ్రీశ్రీశ్రీ కల్నల్ టి శ్రీనివాసులు

శక్తిపాత సిద్ధ మహాయోగం
మార్గ పరిచయం



శ్రీ.సిద్ధ మహాయోగ ఆశ్రమం

-ఆత్మ సాక్షాత్కారానికి సిద్ధగురువు ద్వారా మార్గదర్శనం

శక్తిపాత సిద్ధ మహాయోగం
మార్గ పరిచయం
శ్రీశ్రీశ్రీ మహాయోగిని మహాలక్ష్మి

హక్కులు :

శ్రీ సిద్ధమహాయోగ ఆశ్రమం
విశాఖపట్నం -530046

ప్రథమ ముద్రణ:
నవంబర్, 2025

వెల: రూ. 95/-

పుస్తకం లభ్యమయ్యే చిరునామా:

శ్రీ సిద్ధమహా యోగాశ్రమం
విశాఖపట్నం-530046

ముద్రణ:
సాయి స్క్రీన్స్ ఆఫ్సెట్ & స్క్రీన్ ప్రింటర్స్
రామ టాకీస్, శ్రీనగర్, విశాఖపట్నం- 530013

భూమిక

ఎన్నో జన్మలకి కూడా సాధ్యపడని అతి కష్టమైన కుండలినీ శక్తి జాగరణ, శక్తిపాత సిద్ధ మహాయోగ మార్గం ద్వారా సిద్ధగురువు కృపతో తక్షణమే జరిగి గురువు యొక్క మార్గదర్శనంలో ఆత్మజ్ఞానాన్ని పొందుతూ అతి సులువుగా పరమాత్ముని తెలుసుకోగలుగుతాడు. ఇటువంటి అత్యున్నతమైన మార్గం గురించి ఈ పుస్తకం ద్వారా పరిచయం చేయడానికి ప్రయత్నించాను. ఈ పుస్తకాన్ని చదివిన ఆధ్యాత్మిక సాధకులందరూ సిద్ధగురు పరంపరానుగతమైన శక్తిపాత సిద్ధ మహాయోగ మార్గం యొక్క ఔన్నత్యాన్ని తెలుసుకొని లాభాన్వితులవుతారని ఆకాంక్ష.

నా గురుదేవులైన పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ కల్నల్ టి. శ్రీనివాసులు గారికి ముకుళిత హస్తాలతో వినయాంజలి ఘటిస్తూ, ఈ పుస్తకాన్ని సమర్పిస్తున్నాను.ఆయన దివ్య కృప అందరిపై ఎల్లప్పుడూ ఉండుగాక .

-శ్రీ మహాయోగిని మహాలక్ష్మి

విషయ సూచిక

విషయ ప్రవేశము 1

శక్తిపాతం అంటే ఏమిటి? 3

శక్తిపాత సిద్ధమహాయోగం యొక్క మూలము 5

శక్తిపాతం యొక్క ప్రయోజనం ఏమిటి? 8

శక్తిపాతం ఎందుకు మహాయోగంగా ప్రసిద్ధి చెందింది? 8

గురుతత్వం యొక్క మహత్యం 9

శక్తిపాత సిద్ధ మహాయోగ మార్గానికి ఇతర సాధన మార్గాలకి ఉన్న వ్యత్యాసము 11

కుండలినీ శక్తి జాగరణ అయిన తరువాత ఏమి జరుగుతుంది? 14



ఆది గురువు

శ్రీ దక్షిణామూర్తి

విషయ ప్రవేశము

సృష్టిలో ఉన్న ప్రతీ ఆత్మ యొక్క ఏకైక పరమ లక్ష్యము తాను పరమాత్మను అనే అనుభవంలోకి వెళ్లడమే. జన్మ తీసుకున్న ప్రతీ ఆత్మ కూడా తాను కాని, తనవి అనుకుంటున్న సత్వ, రజో, తమో గుణముల సంస్కారముల, వాసనల బందిఖానా నుండి విడుదల కావడాన్ని మోక్షము, జన్మరాహిత్యము లేదా కైవల్యము అంటారు. మోక్షానికి చేరడానికి చేసే ప్రయత్నమే అసలైన ఆధ్యాత్మిక సాధన. అసలైన ఆధ్యాత్మిక సాధన కోసము అనేక రకాలైన ఆధ్యాత్మిక మార్గాలు ఉన్నాయి. భక్తి, జ్ఞాన, కర్మ, మంత్ర, యంత్ర రాజ, లయ, క్రియా యోగాలు ఇలా సాధకులు ఏ మార్గం అవలంబించినా తీవ్ర ఆకాంక్ష, అవిరళ కృషి అవసరం. తీవ్రభక్తి, తీవ్ర సాధన ఉన్న సాధకులలో ఏ మార్గంలో అయినా కుండలినీ శక్తి జాగరణ అరుదుగా జరుగుతూ ఉంటుంది. దీనిని "దైవీ దీక్ష" అని అంటారు. సాధకుడు ఎటువంటి కోరిక లేకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో, పూర్తి శరణాగతి భావనతో, తీవ్రమైన అఖండమైన నిరంతర భక్తితో ఉన్నప్పుడు మాత్రమే ఇలాంటి దైవీ

దీక్ష జరుగుతుంది. అయితే ఈ మార్గాల ద్వారా శక్తి జాగరణ జరగడానికి కొన్ని సంవత్సరాలు, ఒక జన్మ లేదా అనేక జన్మలు కూడా పట్టవచ్చు. సాధకుడికి మరీ ఇంత ప్రయాస లేకుండా తక్షణమే కుండలినీ శక్తి జాగరణ జరగడానికి లేదా పొందడానికి అత్యంత సులువైన, శక్తివంతమైన, సమర్థవంతమైన, ప్రాచీన-మైన మరియు ఉన్నతమైన మార్గము "శక్తిపాత సిద్ధ మహాయోగ మార్గము". ముందు చెప్పుకున్నట్టుగా దైవీ దీక్షలో శక్తి జాగరణ జరిగినప్పుడు సాధకులకు కుండలినీ శక్తి జాగరణ జరిగిందని ఎరుక లేకపోవచ్చు, ఒకవేళ ఎరుక ఉన్నా శక్తిని నియంత్రించడంలో విఫలం అవ్వచ్చు. అందువలన సాధకుడు కర్మ ఫలితాల తీవ్రత అవగాహన లేనప్పుడు సంస్కార, వాసన గుణాలు నియంత్రణలో లేనప్పుడు మరియు గురువు యొక్క మార్గదర్శనం లభించనప్పుడు సాధకుడు పరమ లక్ష్యాన్ని చేరుకోవటానికి మార్గం అత్యంత కఠినతరంగా మారవచ్చు. అందువలన కుండలినీ శక్తి జాగరణ గురుమాధ్యమంగా జరగడం క్షేమము మరియు ఉత్తమము.

శక్తిపాతం అంటే ఏమిటి?

కుండలినీ శక్తి జాగృతమై, ఆత్మసాక్షాత్కారమును పొందిన ఒక మహా సిద్ధ గురువు తన ఆధ్యాత్మిక లక్ష్యాన్ని చేరుకోవాలనే తీవ్రతపన కలిగిన అర్హత ఉన్న శిష్యునిలో నిద్రాణంగా ఉన్న కుండలినీ శక్తిని జాగృతమొనరించడాన్ని "శక్తిపాతం" అంటారు. శక్తిపాతము అంటే శక్తి పడుట అని అర్థము. శక్తి అంతటా నిండి ఉన్నది. అణువు అణువులోనూ నిండి ఉన్నది కానీ ఇది ఎక్కడినుండి ఎక్కడ వరకు పడుతుంది లేక జారుతుంది అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. అందువలన గురువు యొక్క ఆత్మ శక్తి శిష్యుని యొక్క ఆత్మ శక్తిని మేల్కొల్పుటయే శక్తిపాతమునకు నిజమైన అర్థము. గురువు ఆధ్యాత్మిక దృష్టిలో పై స్థానము అంటే ఉన్నత స్థానమున ఉండుట మరియు శిష్యుడు క్రింది స్థానంలో ఉండుట జరుగుతుంది. అందువలన గురువు యొక్క శక్తి క్రింది స్థానంలో గల శిష్యుని చిత్తము పై జారుతూ శిష్యుని ఆత్మశక్తిని అంతర్ముఖముగా మేల్కొల్పి క్రియాశీలమై-నదిగా చేస్తుంది. ఈ మేలుకొలుపు మరియు క్రియాశీ-లత "శక్తిపాతము" ద్వారా సహజముగా జరుగుతుంది.



కుండలినీ శక్తి జాగరణకు ముందు

శక్తిపాతము కేవలము సాధన యందలి ఒక "అవస్థా" విశేషమే. ఈ అవస్థలో శక్తి “బహిర్ముఖతను వదిలి అంతర్ముఖముగా జాగృతమై క్రియాశీల మగును". ఈ అవస్థను విభిన్నమైన సాధనల ద్వారా కూడా పొందవచ్చును. ఉదాహరణకు తీవ్ర భక్తి, ఆత్మ జ్ఞానము, ఉపాసన, జపము మొదలైనవి. శక్తిపాతము మరియు హఠయోగమునందు దీనిని "కుండలినీ" అని అంటారు. యోగ దర్శనమున "ప్రత్యక్ చేతన" అంటారు. ఇది కూడా శక్తిని అంతర్ముఖముగా చేయుటకు ఒక సాధన మాత్రమే. యోగమునందు చాలా రకములు గలవు. "ధ్యానయోగము" అంటే మనసును ఏదో ఒక విషయము నందు ఏకాగ్రము చేయునట్టి అభ్యాసము. "హఠయోగము" అనగా ఆసనములు, ముద్రలు, ప్రాణాయామముల ద్వారా కుండలినీ శక్తిని జాగృతమొనర్చునట్టి వైజ్ఞానికమైన శాస్త్ర సంబంధమైన పద్ధతి. "జపయోగము" అనగా సాధకుడు తమలో గల ప్రాణము ఆధారముగా ఏదో ఒక మంత్రమును అనేకసార్లు స్మరించుచూ ప్రాణశక్తిని అంతర్ముఖముగా జాగృతమొనర్చునట్టి ఉపాయము. "నాదయోగము" అనగా మనస్సులో వినిపించుచున్న అనేకమైన నాదములను వినుట అభ్యాసము



కుండలినీ శక్తి జాగరణ తరువాత

చేయుచూ కుండలినీ శక్తిని జాగృతమొనర్చునట్టి ఉపాయము.

శక్తిపాత సిద్ధమహా యోగం యొక్క మూలము



శక్తిపాత సిద్ధమహా యోగము అత్యంత ప్రాచీనమైనది, ఉన్నతమైనది మరియు శక్తివంతమైనది.

ఈ మహా యోగానికి సాక్షాత్తు దక్షిణామూర్తి ఆది గురువు. వేదాలలో మొట్టమొదటిగా శివుడు పార్వతి దేవికి శక్తిపాత దీక్ష ఇచ్చినట్లుగా ప్రస్తావించడం జరిగింది. ప్రత్యేకంగా పార్వతీదేవికి, శక్తి జాగరణ అవసరం లేనప్పటికీ మానవాళి యొక్క ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం, మోక్షం పొందుటకు మరియు ఈ శక్తిపాత సిద్ధమహా యోగాన్ని కూడా ప్రారంభించడానికి శివుడు పార్వతీదేవికి మొట్టమొదటిగా దీక్షనివ్వడం జరిగింది.




శ్రీ వశిష్ఠుల వారు శ్రీ రామునికి శక్తిపాతం చేసినట్లుగా యోగ వాశిష్ఠంలోనూ, శ్రీ అంగీరస మహర్షి శ్రీ కృష్ణునికి శక్తిపాతం చేసినట్లుగా భాగవతంలోనూ మరియు శ్రీ కృష్ణుడు అర్జునుడికి శక్తిపాతం చేసినట్లుగా మహాభారతంలోనూ తెలుపబడింది.



అయితే ఆది గురువు శ్రీ దక్షిణామూర్తి వారి నుండి శ్రీ జమదగ్ని మహర్షికి, శ్రీ జమదగ్ని మహర్షి నుండి ఎంతో మంది బ్రహ్మజ్ఞానులైన, సమర్థవంతమైన, శక్తిపాత సిద్ధ మహాయోగ గురు పరంపర కొనసాగుతూ వచ్చిందని చారిత్రకమైన ఆధారాల వలన తెలుస్తోంది. శ్రీ విశ్వనాథ మహర్షి మొదలు శ్రీ అయోధ్యాపురి, శ్రీ పరమానంద తీర్థ మహరాజ్, శ్రీ మహాయోగిని లల్, శ్రీ త్రైలోకి బాబా, శ్రీ ముకుంద తీర్థ మహారాజ్ గారి వరకూ ఈ మార్గం సమాజంలో అంతర్వాహినిగా కొనసాగుతూ వచ్చింది.

అయితే శ్రీ గంగాధర తీర్థ మహారాజ్ గారి ద్వారా ఈ మార్గం 600 సంవత్సరాల క్రితం తిరిగి పునరుద్ధ-రించబడి ఆయన నుండి శ్రీశ్రీశ్రీ మహాయోగిని మహాలక్ష్మి గారి వరకు ఎంతోమంది సిద్ధ గురువులతో ఈ శక్తిపాత సిద్ధమహాయోగ మార్గం కొనసాగుతూ వస్తోంది.



శక్తిపాతం యొక్క ప్రయోజనం ఏమిటి?

కుండలినీ శక్తి జాగరణ జరిగిన సాధకులలో శక్తి జగత్తు వైపు కాకుండా అంతర్ముఖంగా ప్రయాణిస్తుంది. అలా ప్రయాణించడం వలన సంస్కార శుద్ధి జరిగి తమో, రజో, సత్వ గుణములు నిద్రాణ స్థితిలో ఉండ-టం వలన కర్మ చక్రం నుండి విడివడి సాధకుడు మోక్షస్థితికి చేరుకుంటాడు.

శక్తిపాతము ఎందుకు మహాయోగంగా ప్రసిద్ధి చెందింది?

సాధకుడి యొక్క ఎటువంటి ప్రయాస లేకుండా గురువు యొక్క ఆత్మ శక్తి ద్వారా సాధకుడులోని కుండలినీ శక్తి జాగరణ జరుగుతుంది. అన్ని నదులు సముద్రంలో కలిసినట్లు అన్ని సాధనామార్గాలు కూడా ఈ శక్తి పాత సిద్ధయోగ మార్గంలో కలుస్తాయి. ఉదాహరణకు భక్తి మార్గంలోని మంత్రము, క్రియా మార్గంలోని క్రియ ఇలా అన్ని సాదన మార్గాలు ఈ మార్గంలో కలిసి ఉంటాయి. అన్ని రకాల మార్గాల యొక్క సాధనలు ఈ మార్గంలో అంతర్లీనంగా ఉండడం వలన శక్తిపాత సిద్ధ యోగ మార్గము మహాయోగ మార్గముగా ప్రసిద్ధి చెందింది.

గురుతత్వం యొక్క మహత్యం

స్కంధ పురాణాంతర్గత గురు గీతలో పార్వతీదేవికి శివుడు గురు తత్వాన్ని గురించి బోధించారని మనందరికీ తెలిసిన విషయమే. గురు గీత అనేది భక్తి, జ్ఞానం, సమర్పణ మూడు మార్గాలను ఒకే సూత్రంలో కలిపిన దివ్య గ్రంథం.
గురు గీత మనకు అందించే విషయాలలో కొన్ని సేకరించి ఇక్కడ పొందుపరచడం జరిగింది.

- గురువు అనేవాడు సత్య, జ్ఞాన, పరమాత్మ స్వరూపుడే.
- గురువుని దర్శించడం అంటే పరబ్రహ్మాన్ని దర్శించడమే.
- గురువు కృపను సాక్షాత్కరింప చేసుకున్న వారు పాపం, పుణ్యం అనే భేద రహిత స్థితికి చేరుకుంటారు.
- గురువు సన్నిధి అంటే మోక్ష ద్వారం.

గురు గీత లో మనకు గురు–శిష్య సంబంధం గురించి ఈ విధంగా ఇవ్వబడింది:
శిష్యుడు, "నేను" అనే అహంకారం, స్వార్థం విడిచి

గురువు పట్ల పూర్తి శరణాగతి మరియు సమర్పణతో ఉన్నప్పుడు, గురువు లోని జ్ఞానశక్తి శిష్యుని లోని జ్ఞాన శక్తిని ప్రకాశింప చేస్తుంది.
ఇది కేవలం బోధ కాదు— అది చైతన్య ప్రవాహం.

కుండలినీ శక్తి జాగరణ జరిగి, శక్తి రాకపోకల పైన నియంత్రణ కలిగి ఉన్న శక్తి పాత సిద్ధగురువు, పరమాత్మని చేరాలన్న తీవ్ర తపన వున్న శిష్యునిలో, నిద్రాణంగా వున్న కుండలినీ శక్తిని, తన ఆత్మ శక్తితో మేల్కొలిపి మరియు ఆత్మజ్ఞాన మార్గదర్శనం చేస్తూ ఆధ్యాత్మిక మార్గాన్ని సుగుమమం చేస్తాడు. అయితే శిష్యుడు పూర్తి మరియు త్వరితగతిన ఆధ్యాత్మిక లక్ష్యానికి చేరడానికి శిష్యునికి గురువు పట్ల పూర్తి భక్తి మరియు శరణాగతి అనివార్యము.శిష్యుడు గురువు కి పూర్తి శరణాగతి చెందినప్పుడు అతి సహజంగా అకర్తృత్వ భావన (నేను అనే అహంకార భావన తొలగడం) అనుభవంలోకి వచ్చి అనేక జన్మలనుండి మోస్తూ భరిస్తున్న అజ్ఞానం, సంస్కార, వాసనల నుండి బయటపడి కర్మచక్ర బంధ విముక్తుడు అవుతాడు.

శక్తిపాత సిద్ధమహా యోగ మార్గానికి ఇతర సాధన మార్గాలకి ఉన్న వ్యత్యాసము

శక్తిపాత సిద్ధ మహాయోగ మార్గం	ఇతర సాధన మార్గాలు
శక్తిపాతం ద్వారా కుండలినీ మేలుకొంటే సాధన త్వరగా సిద్ధిని పొందుతూ కర్తృత్వ అభిమానం యొక్క స్థానంలో ఉదారమైన నిస్సంగభావము అభివృద్ధి అవుతుంది.	కుండలినీ జాగృతి పొందటానికి చేసే ఇతర సాధనలలో నేను చేస్తున్నాను అనే అహంకారము లేక కర్తృత్వ అభిమానము ఉంటుంది.
గురువు ద్వారా మాత్రమే శక్తిపాతం అనే ప్రక్రియ ఇవ్వబడుతుంది.	తీవ్రభక్తి, తీవ్ర సాధన ఉన్న సాధకులలో ఏ మార్గంలో అయినా కుండలినీ శక్తి జాగరణ అరుదుగా జరుగుతూ ఉంటుంది. దీనిని దైవీ

	దీక్ష అని అంటారు. ఇలాంటి దైవీ దీక్ష, సాధకుడు ఎటువంటి కోరిక లేకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో, పూర్తి శరణాగతి భావనతో, తీవ్రమైన అఖండమైన నిరంతర భక్తితో ఉన్నప్పుడు మాత్రమే జరుగుతుంది.
సాధకుడికి ఎటువంటి ప్రయాస ఉండదు.	సాధకుడు తీవ్రమైన, నిస్వార్థమైన, నిరంతరాయం గా సర్వకాలములలో భగవంతుడిని మరువనటువంటి భక్తి, కఠోరమైన ఆసనాలు వేయుట, ముక్కు మూసుకొని

	ప్రాణాయామం చేయుట, ఆహార నియమాలు మొదలైనవి పాటించవలసి ఉంటుంది.
శక్తి జాగరణ తక్షణమే జరుగుతుంది.	కొన్ని సంవత్సరాలు ఒక జన్మ లేక అనేక జన్మలు కూడా పట్టవచ్చు.
గురు మాధ్యమంగా కుండలినీ శక్తి జాగరణ జరగడం వలన ఇది క్షేమము మరియు శుభకరము	దైవీ దీక్షలో శక్తి జాగరణ జరిగినప్పుడు సాధకులకు కుండలినీ శక్తి జాగరణ జరిగిందని ఎరుక లేకపోవచ్చు ఒకవేళ ఎరుక ఉన్నా శక్తిని నియంత్రించడంలో విఫలం అవ్వచ్చు.


కుండలినీ శక్తి జాగరణ అయిన తరువాత ఏమి జరుగుతుంది?

శక్తి మేల్కొనడంతోనే సంస్కారములను క్రియలుగా మార్చుచు వాటిని క్షీణింప చేయును. వాసనలను కూడా క్షీణింప చేయును. సంస్కారములు తగ్గుచూ వాసనలు కూడా తగ్గిపోవును. చిత్తవృత్తులు క్లిష్టమైనవి ముందుగా పోవును. తర్వాత తేలికైనవి తగ్గుచూ క్రమముగా పూర్తిగా ఆగిపోవును. ఈ విధంగా ఆలోచనలు కూడా శాంతమగును. ఈ విధంగా కామ, క్రోధ, లోభ, మదమాత్సర్యములు నిర్మూలన మగును. ఈ వికారములు, వాసనలు, చిత్తవృత్తులు అవిద్యకు అనుబంధముగా పనులు చేయుచుండును. ఈ వికారములతో కలిసి మాయ మనసును చంచలముగా చేసి ప్రపంచమున ఇటు నటు పరిగెత్తునట్లు చేసి అలసిపోవునట్లు చేయును. బుద్ధి మీద ఈ మాయ యొక్క ప్రభావము చెడ్డవి అయిన బుద్ధులను కలిగించుట, ఆలోచించుట, నిర్ణయించుటలో మంచి నిర్ణయం తీసుకొన లేకపోవుట జరుగును. ఈ వికారములు మొదలైన దుర్గుణముల రెక్కలు తెగిపోగానే అవిద్య నిర్జీవమగును. కనుక వీనిని

నశింపచేయుట తేలిక అగును. సాధకుని లో చిత్తశుద్ధి పూర్తి కావడంతోనే క్రియలు తమంతట తామే సూక్ష్మముగా మారును లేక పూర్తిగా ఆగిపోవును. పై సాధనల వలన ఆ చైతన్య శక్తి తిరిగి ఆత్మయందు లీనమగును. ఆత్మ మరియు మనస్సుల సంయోగము పూర్తిగా పోవును. చిత్తం యొక్క కార్యశీలత పోయి ఆత్మస్థితి యొక్క అవస్థ లభించును. మరియు జీవికి సమాధి రూపమైన పరమసిద్ధి లభించును.




-జై గురుదేవ్-




1.Swami Gangadhara Teertha Maharaj
స్వామి గంగాధర తీర్థ మహరాజ్




2. Swami Narayana Teertha Dev Maharaj
స్వామి నారాయణ తీర్థ దేవ్ మహారాజ్



3. Swami Yogananda Vigyani Maharaj
స్వామి యోగానంద విజ్ఞాని మహరాజ్



4. Swami Vishnu Teertha Maharaj
స్వామి విష్ణు తీర్థ మహరాజ్



5. Swami Shivom Teertha Maharaj
స్వామి శివోం తీర్థ మహరాజ్



6. Swami Sahajananda Teertha Maharaj
స్వామి సహజానంద తీర్థ మహరాజ్



7.Shri Colonel T. Srinivasulu
శ్రీ కల్నల్ టి. శ్రీనివాసులు



8. Mahayogini Mahalakshmi
మహాయోగిని మహాలక్ష్మి


దక్షిణామూర్తి
Dakshinamurthy
శ్రీ శ్రీ జమదగ్ని మహర్షి
Sri Sri Jamadagni Maharshi
పరమపూజ్య మహాగురువు శ్రీ విశ్వనాధ
P.P. Mahaguru Sri Viswanatha
పరమపూజ్య శ్రీ అయోధ్యాపురి
P.P. Sri Ayodhyapuri
స్వామి శ్రీ పరమానంద తీర్థ మహారాజ్
Swami Sri Paramanandha Theerth Maharaj
మహాయోగిని లల్లేశ్వరి
Mahayogini Lalleswari
స్వామి శ్రీ ముకుంద తీర్థ మహారాజ్
Swami Sri Mukunda Theerth Maharaj
శ్రీ త్రైలోకి బాబా
Sri Triloki Baba
స్వామి శ్రీ గంగాధర్ తీర్థ మహారాజ్
Swami Sri Gangadhar Theerth Maharaj
స్వామి శ్రీ నారయణ్ తీర్థ దేవ్ మహారాజ్
Swami Sri Narayan Theerth Dev Maharaj
స్వామి శ్రీ యోగానంద విజ్ఞాని మహారాజ్
Swami Sri Yoganandha Vignani Maharaj
స్వామి శ్రీ విష్ణు తీర్థ మహారాజ్
Swami Sri Vishnu Theerth Maharaj
స్వామి శ్రీ శివోం తీర్థ మహారాజ్
Swami Sri Shivom Theerth Maharaj
స్వామి శ్రీ సహజానంద తీర్థ మహారాజ్
Swami Sri Sahajanandha Theerth Maharaj
కల్నల్ టి శ్రీనివాసులు
Colonel T Srinivasulu
మహాయోగిని మహాలక్ష్మి
Mahayogini Mahalakshmi


శ్రీశ్రీశ్రీ మహాయోగిని మహాలక్ష్మి

CONTACT US: 9491552378

https://ts-mahayoga-ashram.org/

Sri Siddha Mahayoga Ashram,
Blue Heavens Gated Community,
Gallavanipalem, Vizag Steel plant
Road, Visakhapatnam, AP-530053

